ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.12.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండ, తదితర అంశాలపై విపక్షాల గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. చైనాతో భారత్ సంబంధాలలో ఇటీవలి చోటుచేసుకున్న పరిణామాలకు సంబంధించి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ లోక్‌సభలో ఈరోజు ప్రకటన చేయనున్నారు.
3. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగ సేవలను సామాన్యుడికి అందుబాటు ధరల్లోకి తీసుకువస్తోందని కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.
4. ఫెంగల్ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

------------------------------

**PAR-ADJOURN**

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండ, ప్రముఖ వ్యాపార వర్గం లంచం ఇచ్చిన ఆరోపణలతో సహా పలు అంశాలపై విపక్షాల గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. లోక్‌సభలో, ఈ ఉదయం సభ సమావేశమైన వెంటనే, సదరు వ్యాపార వర్గంపై

వచ్చిన లంచం ఆరోపణలు, సంభాల్‌లో హింస, మణిపూర్‌లోని పరిస్థితులతో సహా వివిధ అంశాలపై చర్చించాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టేందుకు ప్రయత్నించినప్పటికీ విపక్షాల నినాదాలు కొనసాగాయి. కాంగ్రెస్, వామపక్షాలు, డీఎంకేలకు చెందిన పలువురు విపక్ష సభ్యులు సభా వేదిక వద్ద నినాదాలు చేయడం వల్ల గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

రాజ్యసభలో, ఆ రోజు సభ సమావేశమైనప్పుడు, సదరు  వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలు, సంభాల్‌లో హింస, మణిపూర్  ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి తదితర అంశాలపై ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన వాయిదా నోటీసులను చైర్మన్ జగదీప్ ధంఖర్ తిరస్కరించారు. కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ, వామపక్షాలు, ఆప్ తదితర పార్టీల సభ్యులు సభలో గందరగోళం సృష్టించారు. సభ నిర్వహణకు అనుమతించాలని చైర్మన్ సదరు సభ్యులకు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

---------------------------

**LS-JAISHANKAR**

చైనాతో భారత్ సంబంధాలలో ఇటీవలి చోటుచేసుకున్న పరిణామాలకు సంబంధించి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ లోక్‌సభలో ఈరోజు ప్రకటన చేయనున్నారు. ఈ మధ్యాహ్నం మంత్రి ఈ ప్రకటన చేసే అవకాశం ఉంది. భారతదేశం చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి నాలుగున్నర సంవత్సరాలుగా నెలకొన్న ప్రతిష్టంభనకు ముగింపు పలుకుతూ తూర్పు లద్దాఖ్‌లోని డెప్సాంగ్,

డెమ్‌చోక్ ప్రాంతాల నుంచి ఇరువైపులా భద్రతా దళాల ఉపసంహరణ చేపట్టారు. కాగా గత నెల బ్రెజిల్ లో జీ20 సమావేశాల సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో జరిపిన చర్చల్లో నిర్ణయం తీసుకున్న విషయంపై ప్రకటన చేస్తారు.

**NSD**

---------------------

**MANDAVIYA BRIEFING EARLY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగ సేవలను చౌక ధరల్లోకి అందుబాటులోకి తీసుకువస్తోందని కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. ఈ ఉదయం న్యూఢిల్లీలో విలేకరులతో డాక్టర్ మాండవ్య మాట్లాడుతూ, 2014లో 387 మెడికల్ కాలేజీలు ఉండగా, అవి దశాబ్దకాలంలో 780 మెడికల్ కాలేజీలకు పెరిగాయని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాలు ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమాలుగా గుర్తింపు పొందాయని మంత్రి వివరించారు.

**NSD**

---------------------------

**REV. INDIA PLASTIC**

ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించే ముందు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థల సుస్థిరాభివృద్ధిని కూడ దృష్టిలో ఉంచుకోవాలని మన దేశం పిలుపునిచ్చింది. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన అంతర్ ప్రభుత్వ సంప్రదింపుల కమిటీ  5వ సెషన్ చివరి సర్వ సభ్య సమావేశంలో మన దేశం,

ప్లాస్టిక్ కాలుష్యం దుశ్ ప్రభావల గురించి ప్రస్తావించింది. ప్లాస్టిక్ కాలుష్యాల నియంత్రణ చాలా కష్టతరమైందని, పరస్పర నమ్మకం, పరిస్థితులు ఆధారంగానే వాటిపై ముందుకు వెళ్లాలని భారత్ సూచించింది. మౌలిక ప్లాస్టిక్ పాలిమర్స్ ను ఉత్పత్తిని నియంత్రించడంపై భారత్ మద్దతు తెలుపలేకపోతున్నదని, ఇది సభ్యదేశాల అభివృద్ధి పై ప్రభావం చూపవచ్చని పేర్కొంది.

**NSD**

--------------------------

**US-HUNTER BIDEN**

తుపాకుల తనిఖీ, అక్రమ మందు గుండు సామాగ్రి స్వాధీనం, పన్ను నేరాలపై తప్పుడు ప్రకటనలు చేసి దోషిగా తేలిన తన కుమారుడు హంటర్ బైడెన్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్ష క్షమాబిక్ష జారీ చేశారు. జో బైడెన్ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ తన కుమారునిపై చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవని పేర్కొంటూ.. ఒక తండ్రిగా, అధ్యకుడిగా క్షమాబిక్షను పెట్టినట్లు తెలిపారు. మరికొన్ని వారాల్లో తుపాకి కేసు, పన్ను నేరాలపై హంటర్ బైడెన్ శిక్ష అనుభవించాల్సిన తరుణంలో, మరోపక్క కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్ లో బాధ్యతలు తీసుకోవసి ఉండగా దానికి రెండు నెలల ముందే అధ్యక్షుడు జో బైడెన్ క్షమాబిక్ష నిర్ణయాన్ని తీసుకున్నారు.

కాగా క్షమాభిక్ష నిర్ణయాన్ని అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. ఇది న్యాయాన్ని దుర్వినియోగ పరచడమేనని పేర్కొంటూ ట్రంప్.... జనవరి 6 హింసాకాండకు పాల్పడిన ఆరుగురికి కూడా ఇంలాంటి క్షమాబిక్షే లభిస్తుందా అని ప్రశ్నించారు.

**NSD**

---------------------------------

**BANGLADESH-ISKCON**

మత సంబంధిత వేడుకల్లో పాల్గొనడం కోసం బంగ్లాదేశ్ నుంచి భారత్ కు రావడానికి బెనాపోల్ చెక్ పోస్ట్ కు చేరుకున్న 83 మంది ఇస్కాన్ సభ్యులను భారత్ కు వెళ్లకుండ బంగ్లాదేశ్ నిలిపివేసింది. పాస్‌పోర్ట్ లు, వీసాలు కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం అనుమతి లేదనే కారణంతో బెనాపోల్ ఇమిగ్రేషన్ పోలీస్ అధికారి ఇంతియాజ్ అషానుల్ క్వాదర్ భుయాన్ వారిని నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు ధృవీకరించాయి. గత రెండు రోజుల్లో బంగ్లాదేశ్‌లోని వివిధ జిల్లాలకు చెందిన ఈ ఇస్కాన్ సభ్యులు భారత దేశంలో మతపరమైన వేడుకల్లో పాల్గొని తిరిగి వెనక్కి రావడానికి బెనాపోల్ ఇమ్మిగ్రేషన్‌కు చేరుకున్నారు. తాము భారత్‌లో ఒక మతపరమైన వేడుకలో పాల్గొనేందుకు వెలుతున్నామని, అయితే ప్రభుత్వ అనుమతి లేదనే కారణంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు తమను వెళ్లనివ్వడం లేదని ఇస్కాన్ సభ్యుల్లో ఒకరైన సౌరభ్ తపాండర్ చెలి తెలిపారు.

**NSD**

---------------------------------

**CYCLONE-TN**

ఫెంగల్ తుఫాను అరేబియా సముద్రం వైపు పయనిస్తుండడంతో తమిళనాడులోని విల్లుపురం, తిరువణ్ణామలై, సేలం, ధర్మపురి, నమక్కల్, కృష్ణగిరి, తిరుపత్తూరు నీలగిరి లోతట్టు జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరువణ్ణామలైలోని కొండ ప్రాంతాల్లోని బండరాళ్లు విరిగి ఇళ్లపై పడడంతో మూడు ఇళ్లు తీవ్రంగా ధ్వంసం అయ్యాయి. ఈ ఉదయం జాతీయ విపత్తు నిర్వహణ దళం

బృందాలు సహాయక చర్యలు ప్రారంభించారు. రానున్న 24 గంటల పాటు కోస్తా తీరం వెంబడి కొన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------------

**ANDHRA-CYCLONE**

ఫెంగల్ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలోని రిజర్వాయర్‌లు సామర్థ్యానికి మించి నిండిపోయాయి. గోగర్భం జలాశయం రెండు గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేశారు. అన్నమయ్య జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు రైల్వే కోడూరు సమీపంలోని గుంజానది పొంగి ప్రవహిస్తోంది. ప్రకాశం జిల్లా కొత్తపట్నం తీరానికి 20 మీటర్ల దూరం వరకు అలలతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కార్తీక మాసం ముగింపు సందర్భంగా భక్తులు సముద్ర స్నానాలకు వెళ్లరాదని మెరైన్ పోలీసులు సూచించారు. తుపాను ప్రభావంతో విశాఖపట్నం నుంచి తిరుపతి, చెన్నైలకు వెళ్లే పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. అవసరమైన చర్యలు చేపట్టడానికి అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**NSD**

-----------------------------

**TELANGANA- BJP CHARGESHEET**

తెలంగాణ శాసన సభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ

ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు తేడా ఏమి  లేదని అన్నారు.  కాంగ్రెస్ ప్రభుత్వంపై  'కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ,  6 అబద్ధాలు, 66 మోసాలు' అనే పేరుతో 12 పేజీల ఛార్జ్ షీట్ ను బీజేపీ విడుదల చేసింది. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.

**NSD**

---------------------------------

**HOCKEY - JUNIOR ASIA CUP**

నిన్న రాత్రి ఒమన్‌లోని మస్కట్‌లో జరిగిన జూనియర్ ఆసియా కప్ హాకీలో భారత్ 8-1 తో దక్షిణ కొరియాను ఓడించి సెమీఫైనల్ కు చేరుకుంది. భారత తరపున అర్షదీప్ సింగ్ హ్యాట్రిక్ సాధించగా, అరైజీత్ సింగ్ హుండాల్ రెండు గోల్స్, గుర్జోత్ సింగ్, రోసన్ కుజుర్, రోహిత్ ఒక్కో గోల్ చొప్పున చేశారు. కొరియా టీంలో తాహియోన్ కిమ్ ఏకైక గోల్ మాత్రమే చేశారు. రేపు రాత్రి 8:30 గంటలకు జరిగే సెమీ ఫైనల్ లో భారత్ - మలేషియాతో తలపడుతుంది.

**NSD**

-----------------------------------

**MP- PRASAD VENDING MACHINE**

మధ్యప్రదేశ్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయినిలోని శ్రీ మహాకాళేశ్వర ఆలయంలో నిన్న ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి JP నడ్డాతో కలిసి లడ్డూ ప్రసాదం విక్రయ యంత్రం - వెండింగ్ మిషన్ ను ప్రారంభించారు. ఈ నూతన సౌకర్యం వల్ల భక్తులు సౌకర్యవంతంగా ప్రసాదాన్ని స్వీకరిస్తారు.

**NSD**

------------------------------

**SHUKLA MP-II 02.12.2024**

**HOCKEY - JUNIOR ASIA CUP**

India beat South Korea 8-1 to top Pool A in the Junior Asia Cup hockey in Muscat, Oman last night. Arshdeep Singh scored a hat-trick, while Araijeet Singh Hundal netted two goals for India. Gurjot Singh, Rosan Kujur, and Rohit contributed one goal each. Taehyeon Kim scored the lone goal for Korea.

With this victory, India advances to the Semi-Finals, where they will face Malaysia, tomorrow at 8:30 PM IST.

**SUDHIR/NET/0520**

**KGS:: HC EP-I 01.12.2024**

**ANDHRA-CYCLONE**

Cyclone Fengal has triggered heavy rains in few parts of Andhra Pradesh and filling up reservoirs in Tirumala to capacity. Officials have opened two gates of the Gogarbham reservoir to release water. In Annamayya district, heavy rains caused the Gunjan river near Railway Koduru to overflow. Prakasam district’s Kothapatnam coast witnessed turbulence, with the sea advancing 20 meters inland. Marine police advised devotees to avoid sea baths during Kartika Masam’s conclusion. Several

flights from Visakhapatnam and services to Tirupati and Chennai were canceled due to the cyclone's impact. Government is closely monitoring the situation and taking necessary measures.

**<><>Allu Murali,**

**VIJAYWADA, MAIL, 1900 HRS**

**SHUKLA :: AARTI MP-I**
**02.12.2024**
**CYCLONE-TN**

In Tamilnadu, moderate to heavy rains are still continuing to lash the interior districts as Cyclone Fenjal is making headway to reach Arabian Sea. Continuous rains were witnessed in the Villupuram, Tiruvannamalai, Salem, Dharmapuri, Namakkal,Krishnagiri,Tirupattur and Nilgiris. In the hill areas of Tiruvannamalai boulders rolled down on houses in the foothills causing heavy damage. Atleast three houses were fully damaged. NDRF personnel began the rescue work this morning.

The Met department has predicted widespread rains in some areas of the Coast for another 24 hours. More from our Correspondent:

**<><>Joy, Chennai, mail, 0737 hrs**

**SHUKLA :: AARTI MP-II**
**02.12.2024**
**BANGLADESH-ISKCON**

Bangladesh stopped 83 ISKCON members from traveling to India through Benapole check post in the last two days, despite them possessing valid passports and visas. Imtiaz Ahsanul Quader Bhuiyan, officer-in-charge (OC) of the Benapole Immigration Police, confirmed that these ISKCON members from different districts of Bangladesh came to the Benapole immigration to go to India to perform religious ceremonies and they returned them back. Bhuiyan said these ISKCON members reportedly had valid passports and visas but lacked specific government permission for travel. Saurabh Tapandar Cheli, one of the ISKCON members, said that they came to participate in a religious ceremony in India, but immigration officials stopped them, citing the absence of government permission.

**NAVALSANG PARMAR/DHAKA/MAIL/0715**

**SHUKLA :: AARTI MP-I**
**02.12.2024**
**MP- PRASAD VENDING MACHINE**

In Madhya Pradesh, Chief Minister Dr. Mohan Yadav and Union Health and Family Welfare Minister JP Nadda inaugurated the Laddu Prasad Vending Machine at Shri Mahakaleshwar temple in Ujjain, one of the world-famous twelve Jyotirlingas yesterday. With this new modern facilities, devotees will receive Prasad conveniently. Shri Mahakaleshwar Temple is the first temple in the country where devotees have been provided the facility to take Prasad from vending machines.

As soon as payment is made by scanning the QR code through the Laddu Prasad vending machines, the packet of laddu will come out of the machine from the Prasad well. Devotees will be able to get 100 gram, 200 gram and 500 gram laddu packets from this machine.

Notably, the Laddu Prasad of the temple and free food prasad in Annakshetra have been awarded 5-star rating by FSSAI.

**Sanjeev Sharma, Bhopal, mail/0731**

**MN::DIVYA DP-I 02.12.2024**
**MANDAVIYA BRIEFING EARLY**

Union Minister Dr Mansukh Mandaviya has said that Narendra Modi Government is making the Health Sector Affordable and Accessible. Briefing media in New Delhi this morning, Dr Mandaviya said, there were 387 medical colleges in 2014, but in a decade it has been doubled to 780 medical colleges. He said, Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana has emerged as the biggest medical scheme in the world.

**ANUPAM MISHRA/0955**

**MN DPP 02.12.2024**

**LS-JAISHANKAR**

External Affairs Minister Dr S Jaishankar is scheduled to make a statement in the Lok Sabha today regarding the recent developments in India's relations with China. The Minister is expected to give his statement this afternoon. Recently, disengagement process at the Depsang and Demchok regions of eastern Ladakh has been completed between India and China, after four and half years of standoff along the Line of Actual Control. Last month, Dr Jaishankar had a meeting with his Chinese counterpart Wang Yi

on the sidelines of the G20 summit in Brazil.

**<><>PARLIAMENT TEAM/1012**

**SHUKLA :: JAIRAJ MP-I**
**02.12.2024**
**TELANGANA- BJP CHARGESHEET**

In Telangana, the BJP has alleged that the Congress government in the state had failed in implementing its assurances given to the people at the time of Assembly elections. Releasing a chargesheet in Hyderabad against the State Government, BJP State President and Union Minister G Kishan Reddy said the state government also failed to initiate action against land grabbers though it had assured during election campaign that it will take strong action if it is voted to power. He pointed out that there is no difference between the BRS and Congress governments in the state. The BJP released a 12-page charge sheet against the Congress government titled, 'Congress Guarantees Garadi-6 lies and 66 Tricks.' Mr Reddy alleged that the Congress government had not fulfilled any of its assurances given to farmers, women and youth.

On the other hand, Congress alleged that the BJP released a charge sheet against the state government's one year in office just to create hungama as Prime Minister Narendra Modi warned state BJP leaders. State Transport Minister P. Prabhakar criticised the BJP's charge sheet against the Congress government, and asked the BJP leaders to come for an open debate on Modi's guarantees for the past 10 years and the Congress's six guarantees.

Meanwhile, Chief Minister Revanth Reddy reaffirmed his government's commitment to farmers' welfare at a press conference last evening. Outlining his administration's achievements over the last year, he emphasised the fulfilment of the promises made to farmers, and announced that the Rythu Bharosa scheme, which will provide financial assistance to farmers will be launched after Sankranti.

**M. S. LAKSHMI/HYDERABAD/MAIL/0751 HRS.**

**SHUKLA MP-I**
**02.12.2024**

**REV. INDIA PLASTIC**

India has called for a critical balance between preventing Plastic Pollution and affecting sustainable development, especially of developing economies. Making an intervention at the Final Plenary of the 5th session

of the Intergovernmental Negotiating Committee in Busan, South Korea, India reiterated the enormity of the challenge of Plastic Pollution. India's statement noted that this is a difficult task which requires mutual trust and understanding of each other's circumstances. India clearly stated its inability to support any measures to regulate the production of primary plastic polymers, as it has larger implications in respect of the right to development of Member States. It stressed on the need for a stand-alone dedicated Multilateral Fund to provide financial resources to Developing countries for meeting incremental costs for their compliance obligations.

**CB/Suparna/0700**

**MN::DIVYA DPP**
**02.12.2024**
**PAR-ADJOURN**

Both the Houses of Parliament have been adjourned till 12 noon amid opposition ruckus over various issues including alleged bribery charges against a prominent business group and violence in Sambhal, Uttar Pradesh.

In the Lok Sabha, as soon as the House met this morning, opposition MPs were on their feet demanding discussion on issues including bribery charges against the business group, violence in Sambhal and the situation in Manipur. Speaker Om Birla tried to take up question hour but the opposition sloganeering continued. Several opposition members from Congress, Left, and DMK were seen raising slogans near the well of the House. As the din continued, the Speaker adjourned the House till 12 noon.

In the Rajya Sabha, when the house met for the day Chairman Jagdeep Dhankhar rejected adjournment notices given by opposition MPs on alleged bribery charges against a prominent business group, violence in Sambhal, Law and Order situation in Manipur and Delhi and others. Members from Congress, DMK, Samajwadi Party, Left parties, AAP and others created noisy scenes in the House. The Chairman urged the Members to allow the House to function. As the noisy scenes prevailed, he adjourned the house till 12 noon.

**<><>PARLIAMENT TEAM/1137**

**MN DPP 02.12.2024**

**LS-JAISHANKAR**

External Affairs Minister Dr S Jaishankar is scheduled to make a statement in the Lok Sabha today regarding the recent developments in India's relations with China. The Minister is expected to give his statement this afternoon. Recently, disengagement process at the Depsang and Demchok regions of eastern Ladakh has been completed between India and China, after four and half years of standoff along the Line of Actual Control. Last month, Dr Jaishankar had a meeting with his Chinese counterpart Wang Yi on the sidelines of the G20 summit in Brazil.

**<><>PARLIAMENT TEAM/1012**

**MN** **DP-II**

**02.12.2024**

**US-HUNTER BIDEN**

U.S. President Joe Biden has issued a presidential pardon for his son, Hunter Biden, who was convicted on charges of making false statements on a gun background check, illegal firearm possession, and tax offenses.

In an official statement, Mr. Biden defended the decision, describing the charges as politically motivated and emphasizing his role as both a father and president.

President Joe Biden's decision comes just weeks before Hunter Biden is set to be sentenced for his conviction in the gun case and guilty plea on tax charges, and less than two months before president-elect Donald Trump is due to return to the White House.

Hunter Biden, publicly disclosed he was under federal investigation in December 2020, in connection with his business dealings in China, and claims of tax and money laundering law violations. He was also convicted in June, this year in a Delaware federal court of three felonies for purchasing a gun in 2018

Meanwhile, President-elect Donald Trump, condemned the pardon. Trump called it a miscarriage of justice and questioned whether others, such as January 6 Capitol rioters, would receive similar clemency.

**MAYUR/NET/VARIOUS/1028**